దగ్గటి దూరం - దూరాటి దగ్గటి

కథారి రాఘవరావు

"రావే శాంతా—ఎప్పుడొచ్చావు వూరి నుంచి"

గుమ్మం దాటి లోనికొస్తున్న చెల్లెలు శాంతమ్మను చూసి, సాదరంగా, సంతోషంగా పలకరించింది పార్వతమ్మ.

"రెండురోజులయింది అక్కయ్యా...ఆ.. బావకెలా వుంది వంట్లో" ఎదురుగా మంచం పై పడుకుని, పై కప్పు కేసి చూస్తూ చుట్ట త్రాగుతూ, తన ధ్యాసలో తానున్న బావగారిని చూస్తూ తన స్థూలకాయాన్ని మంచం పై చేర్చింది శాంతమ్మ.

'ఎవరావచ్చింది' అనుకుంటూ పై కప్పు నుంచి దృష్టి ప్రక్కకు మరల్చి చూసాడు శాంతమ్మ బావ, పార్వతమ్మ భర్త అయిన ఆంజనేయులు.

"ఆ... రాత... అలాగే వుంది... కాకపోతే కొంచెం ఫర్వాలేదనుకో". కొద్దిగా గొంతు తగ్గించి "అప్పుడప్పుడు మతి తప్పిపోతుందే. తనలో తను మాట్లాడు కోవటం" అంటూ భర్తకు మతి స్థిమితం యెంతగా వుందో చెల్లెలు తెలుసుకోవడానికన్నట్లు.

ఆంజనేయులుకు కాస్తంత నత్తి కూడా వుంది. "మ...మరదలు,పిల్ల శాంత కదూ..." బావగారు సరసాన్ని మరదలుపై ప్రదర్శించాడు.

ఆడవాళ్లిద్దరూ నవ్వుకున్నారు.

"ఆ ఇంకా పిల్లనే.. అరవై ఏళ్ళొచ్చినాయి. అమ్మమ్మను, నాయనమ్మను కూడా అయ్యాను... అది సరే గాని.. ఎలా వుంది ఆరోగ్యం". సరసాన్ని తుంచేసి, టాపిక్ మారుస్తూ అంది శాంతమ్మ.

మౌనంగా వూరుకున్నాడు ఆంజనేయులు చుట్ట పొగ పీలుస్తూ. వృద్ధాప్యంలో, అనారోగ్యంతో, బక్కచిక్కి, ఎప్పుడూ మంచాన్నే ఆశ్రయించుకుని, చుట్ట త్రాగుతూ గడుపుతుంటాడు. గుడ్డలు మాసిపోయి, గడ్డం మాసిపోయి, స్నేహ సంబంధమైన దిగుళ్లతో, అసంతృప్తి నిండిన హృదయంతో, అప్పుడప్పుడూ స్థిరత్వాన్ని కోల్పోతున్న మనస్సుతో ఏవో లోకాల్లో విహరిస్తూ వుంటాడు.

"చూసావా, అదీ వరస.. నువ్వు అడిగిన దానికి సమాధానమిచ్చేలోగా, ఆయన మతి, మన ధ్యాసలో నుంచి వేరే ధ్యాస లోకి వెళ్ళిపోయింది". చెల్లెలుకు, తన భర్త సమాధానమివ్వని చేష్టకు సంజాయిషీ యిస్తున్నట్లుగా చెప్పింది పార్వతమ్మ.

"వైద్యముచేయిస్తున్నావు కదా. మందులు అవీవాడుతున్నారా"

"పంజాగుట్టలో...ఆయన పేరేమిటో... సతీష్ అగర్వాల్ గామాలు, ఆయనకు చూపించారు విష్ణువర్ధన్ గారు. ఆయనే పాపం నెలరోజులు సెలవుపెట్టి, హాస్పిటల్‌కు తిరిగి, వైద్యం చేయించారు. అందువల్లే, ఆ మాత్రమన్నా నయమయింది." పార్వతమ్మ చెప్పుకుపోతోంది.

ఖ్ణ్ణ ఎర్ధ్ధ సి గారవరు...

''అదేనే— అల్లుడుగారు. పేరు మర్చి పోయానా. అమ్మాయివాళ్ళు యిక్కడే మెహిదీ పట్నంలో వుంటున్నారు కదా. అల్లుడు, అమ్మాయి 'మా యింటికి రండి, వుందురుగాని' అని వకటే యిదిగా చెబుతున్నారు. నాకూ వెళ్ళి పోవాలనే వుంది. కాని వక్కగానొక్క కొడుకు'' కళ్లమ్మట నీళ్ళొచ్చాయి పార్వతమ్మకు. పైట చెంగుతో కళ్ళొత్తుకుంది. ''వాడిని కళ్లెదురుగా చూసుకుందామని, వాడిని వదలలేక, కోడలి నిరాదరణను, అవిడా, అవిడ తల్లిదండ్రుల సూటిపోటి మాటలను భరిస్తూ, అవమానాలను అవహేళనలను సహిస్తూ గడుపుతున్నాను!'' దిగులుగా భర్తవంక చూసింది పార్వతమ్మ.

''ఏమి... మీరేమి పల్లెత్తు మాట అనే మనుషులు కాదు కదా... లేక పోట్లాడేవాళ్ళా... ఎందుకటా'' పొయ్యిలో కట్టెలను, ఎట్లా యెగదోస్తే కుంట వస్తుందో, శాంతమ్మకు బాగా తెలుసు.

''ఏమిటంటే ఏమని చెబుతానే... అంతా మా ఖర్మ... అడ్డాలనాడు బిడ్డలుగాని గడ్డాల నాడు కాదు కదా. పెళ్ళాం మాటకు యెదురు చెప్పలేని కొడుకు. అత్తసొడ, ఆడబిడ్డలసొడంటే గిట్టనిది కోడలు. మేము యేమాశిస్తున్నాము వాళ్ళవద్ద నుంచి. కాస్తంత ఆదరణ, ఆప్యాయతలే కదా. ముసలివాళ్ళం మాకేం కావాలి. నాతో మాట్లాడదు. పిల్లల్ని మాట్లాడనివ్వదు. ఆవిడే అలా వుంటే, అవిడ తల్లిదండ్రులు యింకెలా వుంటారు. మేము తింటున్నామో... తమటంతేరో... బాగున్నామో... బాగులేదో వాళ్ళకక్కరలేదు. తుగదిలో మమ్ములనుంచాడు ఏంట్లోనే చావండని. నెలకో మాటయాభై మా మొహాన కొడుతున్నాడు. ఎప్పుడో తీరినప్పుడొచ్చి కాసేపు మాట్లాడి వెళ్ళిపోతాడు... ఆ వుండు... కాఫీ కాచుకొస్తాను'' అంటూ లేవబోయింది పార్వతమ్మ.

''కాఫీ వద్దు. ఏమీ వద్దుగాని కూర్చో. ఇప్పుడే లాగి వచ్చానులే'' అక్క పరిస్థితి చూసి సానుభూతిగా అంది శాంతమ్మ.

'గిరి చిన్నప్పుడు యెంత బుద్ధిమంతుడిలా వుండేవాడు. అలాంటి వాడు యెలా తయారయ్యాడు'' స్వగతంలా అనుకునే మాటనే పైకి అనేసింది శాంతమ్మ.

''వాడిదేముంది పిచ్చివన్నాసి... ఆ కోడలు దెయ్యం పట్టి పీడిస్తుంటేను. దానికుండొద్దు బుద్ధి. ఆవిడ తల్లిదండ్రుల అంతస్థుకు మేము తగమట. అవాగరికులమట. పిల్లలను మేము పిలిస్తే సహించలేదు. ప్రేమగా దగ్గరకు తీసుకుంటే భరించలేదు. అందుకే పిలవను. వాళ్ళారు. రానివ్వరు... ఏ మి టో లే... ఇలావున్నాం. చావకుండా... బ్రతకకుండాను... ఇప్పుడు మిడిసిపడితే అయిపోయిందా? లేవు తనకూ కోడళ్ళు రారా. తమా నాలాగే ఏడవరా'' మనిషి అశక్తుడైనప్పుడు, ప్రతీకారాన్ని శాపనార్థాల ద్వారా తీర్చుకుంటాడు.

''ఉండు... కాస్త కాఫీ పెడతాను. చెల్లెలుకు కాఫీ యిచ్చే స్థితిలో లేనుకోకు.'' అంటూ పొరిన కొప్పును సవరించుకుంటూ కిరోసిన్ స్టౌ వద్దకు వెళ్ళింది పార్వతమ్మ.

కాఫీ చేస్తూనే చెల్లెలుతో మాట్లాడుతోంది పార్వతమ్మ.

''సాగాకు వ్యాపారము ఎలా వుంది. మరిది గారి కాస్తవాసికి తిరుగులేదులే.'' చెల్లెలు చేతులకు నిండుగా ఆ చేతికో నాలుగు, యీ చేతికో నాలుగు బంగారు గాజులు, ఆ చెయ్యి వేలికి, యీ చెయ్యి వేలికి చెరో వుంగరము, మెళ్ళో నెక్లెస్ తళతళా మెరిసిపోవటాన్ని చూస్తూ, చూడనట్టు అడిగింది.

''పర్వాలేదు... వద్దనకుండా రావటంలేదు కాని... పర్వాలేదు'' అహంభావాన్ని దర్పాన్ని చాటుతున్నాయి శాంతమ్మ మాటలు. తన స్థితిని చూసి, అక్క యెక్కడ కళ్ళు కుట్టుకుంటుందోనని, కుట్టుకోవాలని, రెండు భావాలు ఆవిడ మాటల్లో ద్యోతకమవుతున్నాయి.

కాఫీ గ్లాసు చెల్లెలుకొకటి, భర్తకొకటి అందించి, తనొకటి తీసుకుంది పార్వతమ్మ.

పార్వతమ్మ, శాంతమ్మ యిద్దరూ అక్కా చెల్లెళ్ళు. పార్వతమ్మకు వక కొడుకు, వక కూతురు. కొడుకు గిరిప్రసాద్, హైదరాబాద్‌లో, వక కాలేజీలో, లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. కోడలు కళ్యాణికూడా, వక స్కూల్లో బి. ఇడి. అసిస్టెంటుగా పనిచేస్తున్నది. గిరిప్రసాద్, ఇల్లరికం కాకపోయినా, రామ్‌నగర్‌లోవున్న అతని అత్తగారి యింట్లో, వక పోర్షన్‌లో అద్దెకుంటున్నాడు. అతని మామగారు, ఆర్. డి. వో. గా రిటైర్ అయ్యి, విశ్రాంతి తీసుకుంటున్నాడు. గిరికి అత్తగారి యింట్లో వుండటానికి యిష్టం లేకపోయినా, భార్య కళ్యాణి మాటను కాదనలేడు. వక పోర్షన్‌లో అత్తా, మామలు, వాళ్ళ కుటుంబం. వేరొక పోర్షన్‌లో తను, తన కుటుంబమూ, తన తల్లిదండ్రులువుంటున్నారు. భార్య మాట ప్రకారమే, తల్లిదండ్రులను, ఆ పోర్షన్‌లోనే వేరేగా వక గదిలో వుంచాడు. నెలకింత అని యిస్తూ, మీ బ్రతుకు మీరు బ్రతకండని చెప్పాడు. వాళ్ళకు వేరే స్థిర, చరస్తులు లేవు. దాచుకున్న డబ్బు లేదు. ఉపసంపాదనా వుద్యోగం చేసిన ఆంజనేయులు ఆ రాబడితోనే, కొడుకును యం.ఏ. చదివించాడు. సంపాదించేయేమి పెనకేసుకోనందునే ఇలా కొడుకూ, ఆధారపడి బ్రతకవలసి వచ్చింది. పార్వతమ్మ కూతురు పేరుశ్యామల. శ్యామల భర్త విష్ణువర్ధన్ కూడా, హైదరాబాద్‌లోనే. ఒక ప్రయివేటు కంపెనీలో పని చేస్తున్నాడు. వాళ్ళు మెహిదీపట్నంలో వుంటున్నారు.

శాంతమ్మ రెండో కొడుకు అనంతమోహన్ కూడా, హైదరాబాద్‌లోనే, పెద్దకోటిలోలో జూనియర్ అసిస్టెంటుగా పని చేస్తున్నాడు. ఆనంద్‌నగర్‌లో వుంటున్నాడు. కుటుంబానికి వంట్లో బాగులేదని కొడుకు తెలుపు బ్రతికి చూడ్డానికి తెనాలి నుంచి వచ్చింది శాంతమ్మ. శాంతమ్మ స్థితి మంతురాలే. భర్త వెంకటాచయ్యకు మొదట్లో యేమీ లేకపోయినా, తరువాత, తరువాత సాగాకు వ్యాపారములో కలిసొచ్చి బాగా సంపాదించాడు. రెండు యిళ్ళు కట్టించాడు. పదెకరాల భూమి సంపాదించాడు. ఇద్దరు కొడుకులు మీద వుద్యోగాలున్నాయి. వాళ్ళకు, ఇద్దరు కూతుళ్ళకు పెళ్ళిళ్ళు చేసాడు. ముగ్గురు కొడుకులు, ఒక కూతురు చదువుకుంటున్నారు.

''వస్తానక్కయ్యా... బావా వస్తాను'' అంటూ లేచింది శాంతమ్మ. మతిస్థిరంగా వుందేమో ''ఊ'' అంటూ అటువైపు చూసి యిటు పొమ్మన్నాడు ఆంజనేయులు.

''ఒకరోజు వుండి, భోజనం చేసి వెళ్ళు శాంతా'' నెమ్మదిగా,జరువుగా అంది పార్వతమ్మ.

ఇటీవల నవజ్యోతి కళానిలయం (జడ్చర్ల) వారు మహబూబ్‌నగర్ జిల్లా స్థాయిలో నాటికలు, ఏకపాత్రాభినయం, లలితగాత్ర సంగీత పోటీలు నిర్వహించినప్పుడు తీసిన చిత్రం.

శ్రీయుతులు గోపాలరెడ్డి, వెంకయ్య, కృష్ణారెడ్డి, దేవమాను కమాల, భానుప్రకాష్, ఎర్రమనేని చంద్రమౌళిగార్లను చిత్రంలో చూడవచ్చు.



బలవంతం చేస్తున్నట్లుగా ఆ మాటల్లో ధ్వనించటంలేదు.

''ఇంకోసారి వచ్చినప్పుడుంటానులే ... కళ్యాణిని పలకరించి వెళతాను'' అంటూ చీర చెంగు నిండుగా కప్పుకుంటూ, పార్వతమ్మ కోడలు కళ్యాణి వాళ్ల గదిలోకి వెళ్లింది శాంతమ్మ.

గుమ్మందాక వచ్చిన పార్వతమ్మ, వెళుతున్న చెల్లెల్ను ఒకసారి చూసి, ఒక్కక్షణం. గుమ్మంలోనే ఆగిపోయి, ఆ తరువాత తన గదిలోకి వెళ్ళిపోయింది.

''రా ... అత్తయ్యా . చాన్నాళ్లకు...'' అంటూ సోఫామీదినుంచి లేచి సంతోషంతో, సాదరంగా ఆహ్వానించింది కళ్యాణి శాంతమ్మను.

''కూర్చోండత్తయ్యా ఎప్పుడు రావటం. అంతా బాగున్నారు'' సోఫా చూపిస్తూ ఆప్యాయంగా పలకరించింది కళ్యాణి. ఎయిర్ కూలర్‌ను ఆన్‌చేసింది.

''రెండు రోజులయిందమ్మా. అబ్బాయేడి. కాలేజీకి వెళ్లాడా. సెలవేకదా ?''

''అవునత్తయ్యా . సెలవే అయినా, ఏదో ఫంక్షన్ వుంది, అంటూ వెళ్లారు. ఈయనకు, సెలవు రోజుకూడా తీరికుండదు అత్తయ్యా. ఎప్పుడూ యేవో ఫంక్షన్లు, మీటింగులు, ఆ పోటీలు, ఈ పోటీలు. రాత్రి కాసేపే ఇల్లూ, పెళ్లాం, పిల్లలూనూ. ఆ కాసేపుకూడా అక్కడే గడిపేయకూడదా అని అంటూ వుంటాను నవ్వుతూ'' ఆత్మీయులను చూసినంత ఆనందంతో గబగబా మాట్లాడింది కళ్యాణి.

''మగవాడు కదా. మనలా ఇల్లూ, వాకిలి కనిపెట్టుక్కూర్చుంటానికి, వాడికెక్కడ కుదురుతుంది. అయినా నీలాంటి సమర్థురాలుంటే, వాడికేమిటమ్మా లోటు. చక్కగా చూసుకుంటున్నావు. యింటినీ, పిల్లల్నూ... అన్నట్టు పిల్లలేరి...?'' ఎంతవరకు పొగడాలో, అంతవరకే పొడగటంలో, ఔచిత్య మెరిగిన స్త్రీ శాంతమ్మ.

దగ్గఱలు దూరం-దూరాలు దగ్గఱ

''పిలుస్తానుండత్తయ్యా ... దొడ్లోనో, పక్కింటివాళ్ళ యింట్లోనో ఆడుకుంటూ వుంటారు.'' ఫెళఫెళలాడే చీరను సవరించుకుంటూ ''సుధా, శశి, క్రాంతి'' అంటూ హడావిడిగా పిలుస్తూ, దొడ్లోకి వెళ్ళింది కళ్యాణి.

శాంతమ్మ కూర్చున్న మధ్య గదిలో గోడ ప్రక్కనున్న పెద్ద టేబిల్‌పై, చిన్న రేడియో, టెలివిజను వున్నాయి. వక్రప్రక్కన డబుల్‌కాట్ మెత్తని పరుపులతో నిగనిగలాడుతూ, ధీమాగా కొట్టొచ్చినట్టు కనపడుతోంది. ఎదురుగ్గా ఎయిర్‌కూలర్, చల్లటి గాలిని విసురుతున్నది. ఇంకా యేమున్నాయో చూద్దామనుకుంటూ, లేచివెళ్లి, ప్రక్కగదిలోకి తొంగి చూసింది శాంతమ్మ. గంభీరంగా నిల్చున్న ఫ్రిజ్ కనిపించింది. ''ఫర్వాలేదు... బాగానే వున్నారు ...'' స్వగతంలో అనుకుంటూ వచ్చి సోఫాలో చతికిలబడింది.

''రండర్రా ... నాయనమ్మ వచ్చింది ... నమస్కారాలు పెట్టండి.'' ఇద్దరు కొడుకులను, కూతురిని వెంటబెట్టుకుని వస్తూ అంది కళ్యాణి.

''నమస్కారం గ్రాండ్‌మదర్'' తల్లిమాట ప్రకారం వుత్సాహంగా పలికాయి పిల్ల చిలుకులు.

''రండిబాబూ... రండమ్మా... పాపిష్టిదాన్ని.. ఏమీ తీసుకురాలేదు. పరధ్యానంగా వచ్చాను'' అంటూ తను పిల్లలకు, తినేవస్తువులేమీ తేనందుకు నొచ్చుకుంటూ, అందుకో అబద్ధాన్ని చేర్చి, సంజాయిషీ యిచ్చింది శాంతమ్మ. పిల్లలు దగ్గఱకొచ్చారు. మగపిల్లల నిద్దరినీ వకవైపు, ఆడపిల్ల నొకవైపు కూర్చోబెట్టుకుంది.

''ఫర్వాలేదత్తయ్యా. మీ రొచ్చారు. మాకంతేచాలు'' అంటూ వంటగదిలోకి వెళ్లింది కళ్యాణి.

శాంతమ్మ పిల్లలను, వాళ్ల చదువు గురించి, బడి గురించి అడుగుతోంది. క్రాంతి, మగపిల్లలకన్నా వుత్సాహంగా గబగబా చెబుతున్నది— అడిగిన సంగతులు, అడగని సంగతులు అన్నిటినీ కలిపి.

ఒక ప్లేటులో పాలకోవా, మరో ప్లేటులో పకోడీలు పెట్టుకుని వచ్చి, వాటిని, శాంతమ్మ ముందున్న టిపాయ్ మీద వుంచింది కళ్యాణి.

''తీసుకొండత్తయ్యా .. పిల్లలూ మీకు డైనింగ్ టేబిల్‌పై పెట్టాను. గొడవ చేయకుండా తినండి.'' అంటూ తన ప్లేటు తెచ్చుకుని శాంతమ్మ ప్రక్కన కూర్చుంది.

''ఏలావుందత్తయ్యా పాలకోవా ?'' పాలకోవా సగం పూర్తిచేసిన శాంతమ్మను చూసి, అడిగింది కళ్యాణి.

''చాలా బాగుందమ్మా... నువ్వే చేసావా?'' ఎంత బాగుందోకాని, చాలా బాగుందనటమే బాగుంటుందని, అలా అన్నది శాంతమ్మ.

''అవునత్తయ్యా...'' అత్తగారి మెచ్చుకోలును స్వీకరిస్తూ చిరునవ్వుతో పలికింది కళ్యాణి.

''మా అక్కయ్యకూడా బాగానే చేస్తుంది. కాని యింత బాగా కుదరదు దానికి'' స్వంత అత్తగారి గురించి, స్వంత కోడలి కబుర్లు వినాలనే కోరికతో, పార్వతమ్మను రంగంలోకి లాక్కొచ్చింది శాంతమ్మ.

''ఆ... ఆవిడకు చేతగానిదేమిటి... అన్నీ చేతనవును... అన్నీ వచ్చును. ఇతర్లకేమీ రాదూ. ఇతర్లేమి చేసినా తనకు గిట్టదు. అన్నిట్లోనూ, తనదే పైచేయిగా వుండాలని అనుకుంటుంది'' శాంతమ్మ బాణం గురి తప్పలేదు. తగలవలసిన చోటే తగిలింది.

''అదో ఛాదస్తపుది. తన కాలం వేరు, నీ కాలం వేరు. మారిన కాలంతోపాటు మనమూ మారాలి. లేకపోతే యెలా'' రగులుకున్న అగ్నిలోకి, మరో పుడక వేసింది శాంతమ్మ.

''పెళ్లప్పుడే తెలిసింది ఆవిడ తత్వం. క్రొత్త డిజైన్‌లో, ఫాషన్‌బుల్‌గా నక్లెస్ చేయించుకుంటామంటే, 'యిదేమిటి, ఏం బాగుంటుంది, ఈ రాళ్లేమన్నా వుంటాయా! శుభ్రంగా నా నక్లెస్‌లాంటిదే చేయిద్దాముంటూ' తన పెత్తనం వెలిగించి, ఆ నక్లెసునలా నాశనం చేసింది. పల్చగా, రేకులా వుండే తాళిబొట్టు చేయించుకొచ్చింది. ఏం! తన కూతురికి పనిగట్టుకునల్లా చెప్పి, మందంగా కుడుముల్లా వుండే మంగళసూత్రాలు చేయించుకోలేనిది, కోడలి కెందుకలా చేయించలేదు. కూతురి లాంటిదే కోడలనే జ్ఞానం వుండొద్దూ. ఆ తరువాత మాత్రం, కొడుకును కష్టపడి చదివించాను. తినోతినకో చదివించాను అంటూ అందరిదగ్గఱా డప్పు వాయించుకుంటోంది. ముచ్చటపడి నేను ఫలానా రంగు పట్టుచీర



తీసుకుంటానంటే, 'ఆ అదేం బాగుంటుంది... నీకేం తెలుసు' అంటూ నా మాట పడనివ్వక, నా కిష్టంలేని చీర కొనేటట్టుచేసింది కొడుకు చేత ఏం నాకామాత్రం స్వతంత్రం లేదా. ఇన్నాళ్ల జీతం సంపాదనలో మిగిల్చింది యేంజేసారు. కూతురికి దోచిపెట్టుకుంటూంది. ఆవిడ పెట్టేదిగాక, మేమూ యింకా పెట్టలేదని యేడుపు. మాకేం లక్షలు మూలిగివున్నాయా. కలసివున్నప్పుడు వక్క పని చేసేదిగాదు. ఇతర్లు చేసింది నచ్చేదికాదు. ఆవిడతో యెవరూ పడలేరు. నేనుగాబట్టి ఆమాత్రమన్నా సర్దుకున్నాను. నా వల్లగాకే, వాళ్ల తిప్పలేవో వాళ్లను పడ మన్నాను. మా తిప్పలు మేము పడుతున్నాము. అయినా యింకా యేడుపు . దేనికి! మేమేదో కాస్త బాగున్నామని తాను కూతురికి యింకా యింకా దోచిపెట్టలేకపోతున్నానని'' వాక్ప్రవాహం చాలా వుద్ధృతంగా వుంది. చూపులు తీక్షణంగా వున్నాయి. ముఖంలో ఆవేశం తాండవిస్తోంది. సమరానికి సన్నద్ధమయిన వీరనారిలా వుంది, కళ్యాణి.

ప్రవాహం యింకా వుద్ధృతమయితే, దుష్ఫలితాలు కలిగే సూచనలు కనింపిచాయి, శాంతమ్మకు. ''ఆ...ఎందుకు... దాని ఛాదస్తం కాకపోతే.. ఏదో యింత తిని వకమూలన పడి వుండక...బంగారం లాంటి కోడలుతో వైరం . పోనివ్వమమ్మా దాని యేడుపు దాన్నేడవనీ. నవ్వేవాళ్ల అదృష్టమేమని యేడ్చే వాళ్లను యేడవనీ అని సినిమా పాట కూడా వుంది గదా...''వాతావరణాన్ని తేలిక చేయటానిగ్గాను, తన మాటలకు తనే నవ్వుతూ, అక్క చర్యను నిరసించి, కోడలి మెప్పుకోసం, కోడలికే వోటు వేసింది శాంతమ్మ.

''వస్తానమ్మా టయిము అయిదవుతోంది'' అంటూ లేచింది శాంతమ్మ.

''ఉండత్తయ్యా ... రాత్రికి వుండి... రేపు వెళుదురుగాని'' తనూ సోఫాలోంచి లేచింది కళ్యాణి.

''వద్దులే మ్మా. ఈసారొచ్చినప్పుడు వుంటానులే''

''పోనీ రాత్రికి భోం చేసి 8.00 గంటలకు వెళ్ళొచ్చులే అతయ్యా సిటీ బస్సులు వుంటాయి కదా ..'' ఆప్యాయతతో కూడిన వత్తిడి కళ్యాణి మాటలలో కనిపించిందింది

''లేదులే అమ్మాయి'' అంటూ రెండ డుగులు వేసింది శాంతమ్మ.

''పోనీ వుండండి...వుండమంటే వుండటం లేదు '' అంటూలోని కెళ్ళి వచ్చింది కళ్యాణి. శాంతమ్మకు బొట్టు పెట్టి, జాకెట్టు గుడ్డ శాంతమ్మ చేతిలో పెట్టింది.

''ఎందుకమ్మ...నీ ఆప్యాయతలే చాలు... వస్తానమ్మా'' అంటూ పిల్లలకు తలావక ముద్దిచ్చి బయటకు నడిచింది.

దగ్గఱలు దూరం దూరాలు దగ్గఱ

''ఏంటమ్మా ... ఇంతసేపయింది ... '' ఇంటోకి వస్తున్న తల్లిని చూసి, పలకరింపుగా అన్నాడు ఆనందమోహన్.

''ఎక్కడరా.. మీపెద్దమ్మగారింటికి వెళ్ళానా ఆవిడతో కాసేపు మాట్లాడాక, నీ వదిన అదే గిరిప్రసాద్ భార్య కళ్యాణి, వొకటే బలవంతం 'వుండత్తయ్యా, వుండత్తయ్యా' అంటూ వకటే యిదయిపోయింది. ఈరాత్రికి వుండమని మరీ మరీ బలవంతం చేసింది. ''వద్దమ్మా వెళతాను, ఈసారొచ్చినప్పుడుంటానులే'' అని చెప్పి వొప్పించేటప్పటికి నా తాతలు దిగివచ్చారు ఏమి ఆప్యాయత, ఏమి అభిమానం...'' మంచం పై కూర్చుని అరచేతిని క్రిందకుపైకి ఆడిస్తూ చెబుతున్నది శాంతమ్మ. తన కోడలు సుమిత్ర కూడా అక్కడే వుంది. ఆవిడ వినాలనే వుద్దేశ్యం తోనే తన కోడలుకూడా అలాగేవుండాలని తెలియ జేస్తూ, అలా మాట్లాడింది శాంతమ్మ. అత్త చెబుతున్న మాటలకు మూతి మూడువంకర్లు త్రిప్పుకున్న కోడలు సుమిత్ర మొహం మాత్రం శాంతమ్మకు కనిపించలేదు.

కొడుకు వున్న యింటిని చూస్తున్న శాంతమ్మ, తన యింటిని, తన దర్జాను, స్థితిని తలచుకుని, కళ్యాణి యింటి స్థితిని, పోదాను గుర్తుకు తెచ్చుకుని, రాజును చూసిన కళ్లతో మొగుడ్ని చూస్తే మొత్తబుద్ధయిందన్న స్థితిలోకి వచ్చింది ఆనంద్‌మోహన్ తత్వం చాలా నిరాడంబరమైనది. ఖరీదయిన ఫర్నిచర్ వుండాలని గాని, దర్జాగా వెలగాలనిగాని వుండదు తన సంపాదనకు తగినస్థాయి యెంతో తెలుసుకుని అందుకుతగ్గట్టు బ్రతకడమే, అతనికి ఆనందం. నాలుగు కుర్చీలు, రెండు మంచాలు, వక రేడియో, వక ఫాన్. అతని కనీసావసరాలను తీర్చుతున్నాయి. ఒక గది, మరో అర్ధ గదితో కూడిన యిల్లు చాలనుకున్నాడు. సరిపుచ్చు కున్నాడు. ఒక అమ్మాయి, వక అబ్బాయి చాలనుకున్నాడు. ఇక కనడం ఆపేశాడు. తండ్రి దగ్గర డబ్బున్నా, అడిగి, పొంది, అనుభవించాలనే అత్యాశలేదు అతనికి.

''ఈ చిన్న యిల్లేమి సరిపోతుందిరా— మరో గది వుంటే బాగుండేది—ఏంఅమ్మాయి?'' కొడుకును అడుగుతూ, కోడలి సమర్థింపు కోరుతూ అంది శాంతమ్మ.

''ఇదే యెక్కువయ్యిందంటున్నదే నీ కోడలు...'' నవ్వుతూ, అత్తా కోడళ్లకు అంటించాడు ఆనంద్ మోహన్.

''నాదేముంది. తీసుకోండి మరో పెద్ద యిల్లు. మీ అమ్మగారు చెబుతున్నారుగా'' మీ అమ్మ మాటే మీరు వింటారనే చిన్న నింద, ఆ మాటల్లో ధ్వనింపజేస్తూ అంది సుమిత్ర.

''చూద్దాములే. ఇవ్వాళే ఒక భాగ్యలక్ష్మిని కొన్నాను...'' నవ్వుతూ భార్య ముఖంలోకి చూశాడు ఆనందమోహన్.

''కొంటారు. ఎందుకు కొనరు అలాంటి వాటికి మాత్రమే తగలేస్తారు. నేనేదన్నా చెబితే మాత్రం, వంద చదువుతారు '' రుసరుసలాడింది సుమిత్ర.

'వీళ్ల గొడవతో నాకేమిటి పని ' అను కుంటూ వకచేతి బంగారం గాజులను, మరొక చేతితో తడుముకుని, లోలోపల మురిసిపోతోంది శాంతమ్మ. అత్తగారు గాజులు తడుముకోవడం చూసిన సుమిత్రకు, తన మట్టి గాజులను, భళ్లున బ్రద్దలుకొట్టాలన్నంత కోపం, అసూయ కలిగాయి.

''ఏమిటా దిక్కులు చూడటం. చదువు కోక. చదువుకుంటేనే కాస్త తిండి దొరుకు తుంది. లేకపోతే అడుక్కుతినాల్సిందే.'' తన అక్కసును, కోపాన్ని, పిల్లలపై చూపి, మనసులోని బరువును తగ్గించుకుంది సుమిత్ర.

నెమ్మదిగా, తీరుబడిగా, ఎదుటివాళ్లకు నొప్పి కలిగేటట్టుగానో, కలిగీ కలగనట్టుగానో మాట్లాడటం చేతనవునుగాని, రణరంగానికి తయారుకావటంమాత్రం చేతకాదు శాంతమ్మకు. అనువుగానిచోట అస్త్రసన్యాసం చేయటం, ఆవిడకు బాగా తెలుసు.

ఆ రాత్రి గడిచింది. తెల్లవారింది. సుమిత్ర అందరికీ కాఫీలు కాచి యిచ్చింది. శాంతమ్మ యింకా నిద్ర లేవలేదు అత్తగారికి కాఫీ విడిగా గ్లాసులోపోసి, మూతపెట్టి వుంచింది సుమిత్ర. శాంతమ్మ నిద్రలేచేటప్పటికి సుమారు ఏడు గంటలయింది. లేచి కాలకృత్యాలు తీర్చుకోవ టానికిగ్గాను దొడ్లోకెళ్లింది.

''సుమిత్రా అమ్మకు కాఫీ వేడిగా వుండాలే.

అంధ న్యాయవాది !

జపానులో యోషిక్ టకెషిదా అనే అంధుడు న్యాయవాది కాబోతున్నాడు. ఈయన వయసు 32 సంవత్సరములు. ఈయన ఇటీవలె రెండు సంవత్సరాల న్యాయవాది శిక్షణని పూర్తి చేశాడు. ఈయన మైసూరులో చదువుకునే రోజుల్లో అంధత్వం వచ్చింది. 1982లో న్యాయశాస్త్ర పరీక్షలలో ఉత్తీర్ణుడైన మొదటి అంధ విద్యార్థి కూడా ఇతడే. టోక్యో సుప్రీంకోర్టులోని పరిశోధనా శిక్షణ సంస్థలో న్యాయ శాస్త్రాన్ని అధ్యయనం చేశాడు. క్యోటోలో శిక్షణ తరగతులను పూర్తి చేశాడు. అతని భార్య కూడా, పత్రాలని చదవటంలో బ్రెయిలీ భాషలోకి అనువదించటంలో తోడ్పడింది. వికలాంగుల కేసులని, సంక్షేమ పథకాల కేసులని చేపట్టాలని ఆయన అనుకుం టున్నాడు.

వేడిచెయ్యి.'' ఏదో వ్రాసుకుంటూ అన్నాడు ఆనంద్‌మోహన్.

చిరాగ్గా వుంది సుమిత్రకు. తన యెదుటే, తన అత్త వేరే యింటికోడలిని పొగడటం, ఆవిడ గారి దర్జా, పెద్ద యిల్లు తీసుకోమని ఆవిడ యిచ్చిన సలహా, ఆవిడ తన బంగారు గాజులను తడుముకోవటం, గుర్తుకొస్తున్నాయి.

''నేనేం కాయలేను. ఇప్పటికి రెండుసార్లు వెచ్చబెట్టాను. ఘడియ, ఘడియకు వక్కోకళ్లు వస్తుంటే, యెంతకని చేసేది. అందరితోపాటు లేస్తే బాగుంటుంది. కాని, యెప్పుడో తీరుబడిగా లేస్తే నేనెక్కడ చేయగలను'' చిరాకు, అత్తగారిమీద అలక్ష్యం, ఆ మాటల్లో కనిపిస్తున్నాయి. మాటల్లోనేగాక చేతల్లోనూ ఆ కోపాన్ని కసిని ప్రదర్శిస్తూ, నూనెలో వేగుతున్న కూర ముక్కలను, అటు యిటు పొడిచి, వాటి వళ్లు హూనం చేస్తోంది సుమిత్ర.

''సర్లే చిన్నగా... వింటుందన్న జ్ఞానం కూడా లేదు.'' రణరంగం కాకుండా జాగ్రత్త పడుతున్నాడు ఆనంద్‌మోహన్

వినినా లెక్కలేనట్లుగా వక్కచూపు చూసి, తల త్రిప్పకుంది సుమిత్ర. అత్తగారు తాననిన మాటలను, వినాలని అనుకున్న సుమిత్రకు, కోరిక నెరవేరింది. దొడ్డికెళ్లివస్తూ, కోడలి గొంతువిని, గోడదగ్గఱ ఆగి, మరీ విన్నాది శాంతమ్మ. తన గురించి యెవరేమి అనుకుంటారో వినాలనే కోరికతో, గోడచాటుగా వుండి వినటం, ఆవిడకు అలవాటే. కాసేపు ఆగి, ఏమీ వినన ట్లుగా, తెలియనట్లుగా వచ్చి మౌనంగా మంచంపై కూర్చుంది. 'ఏలాంటి కోడల్ని యిచ్చావురా దేముడా' అని మాత్రం ఎకసార్, రెండుసార్లో మనసులో అనుకుంది.

ఆ సాయంత్రం, దగ్గఱలోనేవున్న తెలిసిన వాళ్ల యింటికి, వెళ్లివస్తానని వెళ్లింది శాంతమ్మ. వక గంటసేపు కాలక్షేపం చేసి,తిరిగి తన కొడుకు యింటికివచ్చింది. వసారాలోకి వచ్చిన శాంతమ్మకు, లోపల గదినుంచి కోడలి గొంతు వినిపిస్తోంది. తన గురించే చెబుతుందేమో, విందామని చప్పుడు కాకుండా, వసారాలోనున్న కుర్చీలో కూర్చుని, చెవులప్పగించి వింటూ వున్నది.

''తీసుకోండత్తయ్యా... ఎప్పుడూ రారు మీరు. ఈ మైసూరుపాక్ నేనే చేసాను. ఎలా వుందత్తయ్యా?'' తన కోడలు ఎవరినో అడుగుతోంది.

''చాలా బాగుందమ్మా . బాగాకుదిరింది'' లోపలున్న అత్త. తన కోడల్ని పొగుడుతోంది ''ఎందుకు బాగుండదు'' మూతి విరుచుకుంది బయటనున్న అత్త.

''కారప్పూస తీసుకోలేదత్తయ్యా . . '' లోపలున్న అత్త తిననందుకు, సుమిత్ర బాధ పడుతోంది.

''చాలమ్మా ... ఎక్కువ తినలేను ... '' తినాలని వున్నా, తినలేని స్థితి తనకున్నందుకు బాధ పడుతున్నది లోపలున్న అత్త.

''ఏమి రోగమో ... తినలేదట'' మనసు లోనే గొణుక్కుంది, బయటనున్న అత్త.

''మీ అత్తగారి స్థితి చాలా బాగున్నట్లుంది. రెండు చేతులకు, చెరి నాలుగు బంగారు గాజులు, మెళ్లోనగలు, ఆవిడ దర్జాయే చూసుకుంటుందా? మీకేమైనా పెట్టేది, చేసేది యేమైనావుందా'' ఎదుటి మనిషి బలహీనతను పట్టుకుని, దానిపై సుత్తిపెట్టి గట్టిగా కొట్టడం చేతనయిన మనిషిలా వుంది ఆ నకిలీ అత్తయ్యగారు.

''ఏమిటత్తయ్యగారూ ... మీకు తెలియనట్లే మాట్లాడతారు ఎంతసేపూ ఆవిడ చేతుల బంగారుగాజులు చూసుకుంటూ, తడుముకుంటూ 'నగలు చూడు నన్ను చూడు' అంటూ లేనివాళ్లను వూరించటమే ఆవిడపనిగాని, ఒక ముద్దూ, ముచ్చటా? కొడుకుమీదే ప్రేమలేదు. యింకా కోడలు, మనవలు, చట్టుబండలూను. వచ్చేటప్పుడు, చిన్నపిల్లలు యెదురొస్తారుకదా. ఏ పండో, ఫలమో తెద్దామన్నా జ్ఞానముందా! చేతులూపుకుంటూ వచ్చింది. ఏం చచ్చేటప్పుడు కట్టుకుపోతుందా. అంత ఆస్థివుంది. ఏం కాస్త యివ్వకూడదా. సాయం చేయకూడదా. ఆవిడ అలా చేస్తే, పిల్లాడ్ని శుభ్రంగా ఏ కాన్వెంటులోనో చదివించేవాళ్లంగామా. వాడికి కాన్వెంటు చదువు చెప్పించటానికి, మాకు స్తోమత లేకేగదా గవర్నమెంటు బడిలో చదివిస్తున్నాము. ఆ లక్ష్మిందేవమ్మగారు చూడండి. కొడుకు పిల్లల్ని, పెళ్లాల్ని సరిగ్గా చూడకపోయినా, ఎంచక్కా, మనవడ్ని పబ్లిక్ స్కూల్లో ఇంగ్లీషు మీడియం చదువు చెప్పిస్తోంది. మా అత్తగారూ వున్నారు ... అనకూడదుగాని ... '' కళ్లు వత్తుకుంటూ, ఈసడింపుగా, మనసులో అత్తగారిపై నున్న యేవగింపును బయటకు కక్కుతోంది సుమిత్ర.

''ఎంతసేపూ కూతుళ్లకు ముట్టజెప్పటం, అల్లుళ్లను అందల మెక్కించడమే పనిగాని, కొడుకులున్నారు. వాళ్లనీ చూద్దాము. వాళ్లూ నాకు సమానమేగదా అనే మాటేలేదు ఆవిడకు. ఈ కొడుకులూ వున్నారు. ఎందుకూ ! నోట్లో నాలికలు లేకుండా'' సుమిత్ర క్రోధానలము, నింగి కెగురుతోంది.

ఈ వేడిని యింకా రెచ్చగొట్టడం మంచిది కాదనుకుందేమో ''పోనివ్వమ్మా, ఎవళ్లపాపాన వాళ్లే పోతారు. నీకేం నువ్వు తెలివిగలదానివి. నీ సంసారాన్ని చక్కగా సరిదిద్దుకునే నేర్పు నీకుంది. మరి నేను వస్తానమ్మా, ప్రొద్దు పోయింది'' అంటూ లేచింది లోపలున్న అత్తగారు.

''కూర్చోండత్తయ్యా .. ఎప్పుడో గానిరారు ..'' ఆప్యాయతతో కూడిన బలవంత- కనిపిస్తోంది సుమిత్ర మాటలలో.

''లేదమ్మా .. వస్తూవుంటాను కదా వస్తాను.''

''ఈ మైసూరుపాక్‌లు నా అల్లుడు వేణు కివ్వండత్తయ్యా...''

లోపలనుంచి, లోపలున్న అత్తగారు బయటకు వస్తున్న శబ్దం వినిపించి, బయటనున్న అత్తగారు, కుర్చీలోంచి లేచి, అప్పుడే బయటనుంచి వస్తున్నదానిలా, లోపలకు వెళ్తోంది

''ఏమిటత్తయ్యా.. ఇప్పుడే వస్తున్నారా...'' తన మాటలు విన్నదేమోననే సంశయంతో, పలకరించింది సుమిత్ర.

''ఔనమ్మా'' అంటూ బయటనున్న అత్తగారు లోపలకు, ''వస్తానమ్మా'' అంటూ, లోపలున్న అత్తగారు బయటకు వెళ్లిపోయారు. ●